# శాపం

యం.వి.వి. సత్యనారాయణ

**ప్రముఖ రచయిత (త్రు)ల కథలు**

'ముసలితనం శాపం కాదు. ఆ వయసులో ఆర్ద్రత పంచినా పంచుకోవలసిన వ్యక్తికి అర్థం గాకపోవడమే శాపమల్లా!

అరవయ్యో యేట నాకోసం యిలాంటి కష్టం కాచుకునుంటుందని ఎవరూ వూహించి వుండరు. చివరికి నా భార్య కూడా.

ఊహించివుంటే సరస్వతి నన్ను కొడుకు దగ్గరికి పంపించి వుండేది కాదు. అక్కడికీ నవ్వుచెప్పాను.

"సరసూ! అద్దాలనాడే బిడ్డలు, గడ్డాలు వచ్చాక కాదు..." అని

"మీ అమ్మగారినీ, నాన్నగారినీ మీ రలాగే చూసుకున్నారా" అంది సరస్వతి.

నవ్వాను.

"ఎందుకు నవ్వుతారు?" అడిగింది సరస్వతి.

"మీ అమ్మగారూ, నాన్నగారూ అన్నావే కానీ, మా అత్తయ్య, మామయ్యా అన్నావా?" ఇంకా నవ్వుతూనే అడిగాను.

ఎప్పటిలాగానే ఆమె మొహం ఎర్రబడింది, చిరుకోపంతో. ముక్కున ముత్యం లాంటి చెమట బిందువు పొడసూపింది.

"అంటే మీ ఉద్దేశ్యమేమిటి?" అంది సరస్వతి.

"నీకు కోపం వచ్చినట్టుంది. జోక్ వేశాన్లే సరసూ."

"అదేం తమాషా అండి? ఎవరైనా వింటే ఏమనుకుంటారు. అక్కడికి మా అత్తమామలను యింట్లో వేగనివ్వలేదనుకోరూ! వాళ్ళకి సర్వమర్యాదలూ, సకల సౌకర్యాలూ అమర్చాం. అయినా మీ తమ్ముడి గారింటికే బయలుద్దేరారు. అక్కడ వాళ్ల కంత సదుపాయం జరగదని తెలియదు. అయినా సరే వాళ్ల పట్టేపట్టు. మనకేం లెండి! వాళ్లకెక్కడుండా లంటే అక్కడే వుంటారు. అంతే కానీ... మనం వుండమంటే వుంటారా! వెళ్లిపొమ్మంటే వెళ్లి పోతారా!..."

చెప్పొద్దూ.

నాకు కష్టం వేసింది. సరస్వతి మనసు నొప్పించాను. ఆమె చెప్పిందంతా కరెక్టే! అంతా బాగానే జరుగుతోంది. అమ్మకీ నాన్నకీ ఆరోగ్యం బాగు పడింది. స్థిమితమైన జీవితం సాగుతోంది అనుకుంటే— అమ్మ సమస్య లేపింది.

"ఎంత కాలం యిక్కడుంటాం. లెండి— చిన్నవాడి దగ్గరికి వెళ్దాం."

నాన్నగారు అక్కడికీ తెల్లబోయారు. వాడికి జీతం చాలదని యిద్దరికీ తెలుసు. భార్యా భర్తలిద్దరూ బద్దకించో, నిర్లక్ష్యం చేసో, భయపడిపోయో ఆపరేషన్ చేయించుకోవాలనుకోలేదు.

వాళ్లకి నలుగురు పిల్లలు.

సంసార సాగరం. చిన్న అద్దె కొంప. వీళ్లిద్దరూ ఎక్కడుంటారు? వైద్యం త్వరగా అందే వూరుకూడా కాదు. రెండు మైళ్లు నడిచి పొరుగూరు వెళ్లాలి.

నాన్నగారు ఇదంతా అమ్మకి గుర్తు చేశారు.

ఎనభై యేళ్ళ మధ్యలో ఇక ప్రయాణా లేమిటి? బిడ్డల దగ్గర ఎక్కడ అనువుగా వుంటే అక్కడే కాలక్షేపం చేసెయ్యక!

ససేమిరా కాదంది అమ్మ.

బయల్దేరి తీరాల్సిందే అంది.

వాళ్ల నిర్ణయానికి తానెంత తెల్ల బోయాడో, సరస్వతీ అంతే తెల్లబోయింది.

మీరిప్పుడు ప్రయాణం చేయడం అంత మంచిది కాదత్తయ్యా! అంది సరస్వతి.

అమ్మ మాట్లాడకుండా చిన్న నవ్వుతో సరిపుచ్చి, ప్రయాణ సన్నాహాలు చేయడం తాను కళ్లారా చూశాడు.

అమ్మా, నాన్న బస్సెక్కి వెళ్ళిపోయాక కానీ సంగతి అర్థమయింది కాదు. సరస్వతితో 'ప్రయాణ సన్నాహాల'కు సంబంధించి పూర్వాపరాలు చర్చించుకుంటూంటే, ఆ విషయం అమ్మకు స్నానం వేళలో వంటగ్యాస్ అయిపోవడంవల్ల గోరు వెచ్చటి నీళ్లే బాత్ రూమ్‌లో వుంచిదంట సరస్వతి.

నీరు వుతుక్కుని అమ్మ బాత్‌రూంకి వెళ్లేటప్పటికి అవి కాస్తా చల్లబడిపోయాయట. కిరసనాయిలు అందుబాటులో లేదు. స్పేర్ సిలిండర్ ఇంకా శాంక్షన్ కాలేదు.

ఈ కటిక నిజాలు అమ్మకి తెలుసు. అయినా సరే అలిగింది. అమ్మకీ నాన్నకీ సౌకర్యాలు యిక్కడి కంటే ఎక్కువగా తమ్ముడింట అమరవుకాక అమరవు. పైగా వాడికే యిబ్బంది. ఎప్పుడూ అప్పులే. పాపం. భార్యకో, నలుగురి పిల్లల్లో ఎవరో ఒకరికి ఎప్పుడూ మందుల ఖర్చే. దగ్గరి కాన్పులు! ఎవరు మటుకు ఏం చేస్తారు? వాడు జాగ్రత్త పడలేకపోయాడు.


అరగంట తర్వాత కానీ సరస్వతి మామూలు మనిషి కాలేకపోయింది.

"నువ్వింత సీరియస్‌గా తీసుకుంటావను కోలేదు. చిన్న విషయంలో అమ్మ ఉపోద్ఘాతం వేసుకుని నాన్నగారిని ప్రయాణం కట్టించింది. అది నాక్కూడా తర్వాత అర్థమయ్యింది కదా!

'అంతేనండీ! ఎవరికీ మమకారం పంచకూడదు. తల్లయినా, తండ్రైనా అత్తయ్యా మామయ్యా మాత్రమే అనుకున్నాను. ఈ వయసులో మనకి మాత్రం ఎవరున్నారు. అబ్బాయి వున్నాడంటే చాలా దూరానికి. మన కాళ్లా చేతులూ వంగితే యిక ఒప్పుడు

తప్పదనుకోండి. ఉన్నవాడు ఒక్కడూ వాడి దగ్గర కాకపోతే ఎక్కడికి వేరుకుంటాం'' అంది సరస్వతి.

''అబ్బాయి పనివేసే ఆఫీస్ ఫోన్ నెంబరుంది కదా. అంతకీ స్టేషన్‌కి రాలేకపోతే ఫోన్ వేసి స్టేషన్ బయట వెయిట్ వేద్దాం! అబ్బాయి ఎప్పుడో వచ్చి రిసీవ్ చేసుకుంటాడు. అదీ యిదీ కాదంటే ఎలా!''




అబ్బాయికి ఇక ఉత్తరం రాయకుండా వుండలేకపోయాను. నాకైతే— యింతలో ఢిల్లీ వెళ్లిపోయి అబ్బాయి దగ్గర సెటిలై పోవాలని లేదు.

కొడుకూ, కోడలూ యీ మధ్య పెద్దపెద్ద గొడవలుపడి యీ మధ్యనే కలుసుకున్నారు. వాళ్ల సంసారం కుదుటపడ్డాక వెళ్లవచ్చునని వూరుకున్నాను. ఢిల్లీ రమ్మని అబ్బాయే రాస్తాడని ఎదురు చూస్తున్నాను. అలాంటి అభిమానాలు పెట్టుకోవద్దటుంది సరస్వతి.

ఇప్పుడేమయ్యింది.

ఉత్తరం రాసినా వాడు రమ్మని కానీ, మమ్మల్ని స్టేషన్లో కలుసుకుంటానని గానీ రాయకుండానే— బయల్దేరివచ్చాం.

ఆఫీస్‌కి ఫోన్ వేస్తే వాడు రాలేదని తెలిసింది. వాడి యిల్లు కొత్త యిల్లట. ఈ మధ్యే కొనుక్కున్నాడట. ఎడ్రస్ ఆఫీస్‌లో తెలీదట.

నాకు విషయాలు కొరుకుడు పడలేదు.

తల్లీ, తండ్రీ యీ రోజు ఢిల్లీ వస్తారని వాడికి తెలుసు. అయినా రాలేదు. ఎవరు రిసీవ్ చేసుకుంటారు, మాలాంటి ముసలి వాళ్లని. ప్రయాణంతో ఒళ్లంతా అలిసి పోయింది. ఎంత త్వరగా యింటికి వెళ్లి పడ్తామా అనిపిస్తోంది.

'ఆఫీస్‌లో లేకపోతే రైల్వేస్టేషన్‌కి బయల్దేరాడమో వాసు?'

''తెలియదండి. మీరెవరండి? అడిగింది అవతలి గొంతు

నేను వాడి కన్న తండ్రిని అని—

గొంతెత్తి అరవాలనిపించింది. అయినప్పటికీ నిగ్రహించుకున్నాను. శాంతంగా చెప్పాను.

''అలాగే సార్. నేను మరి పి.ఎ.నండి. రైల్వేస్టేషన్ యెదుట ఇరానీ హోటలుంది సార్! అక్కడ వెయిట్ చేయండి సార్! నేను రిసీవ్ చేసుకుంటాను.''

''థాంక్స్ తల్లీ! దేవతలాగా ఎదురుపడ్డావమ్మా.''

అంతమాటనకండి సార్ మీ బిడ్డలాంటి వాణ్ని! అవతల క్లిక్ మంది.

ఆ తర్వాత సరస్వతి వూరుకోలేదు.

''ఢిల్లీ ఇక్కడా అక్కడా వుందనుకుంటున్నారా! అబ్బాయికి వీలుటుందో, ఉండదో మనని స్టేషన్లో రిసీవ్ చేసుకోడానికి''

''అదేమిటండీ! ఇంత సర్వీస్ చేశారు. రిటైరయ్యారు. ఢిల్లీ అయితే మాత్రం అడ్రస్సును బట్టి వెళ్లలేమంటారా! సిటీ బస్సులుంటాయి. అంతకూ రాకపోతే టాక్సీ అయినా కట్టించుకుని యింటికి వెళ్లలేమంటారా?''

''ఢిల్లీలో మనం అనుకున్నంత సులువు కాదు!''

టెలిఫోన్ బూత్‌లోంచి యివతలపడి సరస్వతి కూర్చున్న హోటికి వచ్చాను. సామాన్లు పక్కన పెట్టుకుని మూర్తీభవించిన నైరాశ్యం లాగా వుంది సరస్వతి.

ఆమెను— కొడుకునూ, కోడల్నీ ఎంత త్వరగా చూడాలా అని వుందనుకుంటాను. ఉన్న వాడొక్కడూ! ఆమె ఆశనా నా ఆశలైనా వాడిమీద గాకపోతే యింకెవరి మీదుంటాయి? అందునా ఈ వయసులో...!

"ఏమయ్యిందండీ?" అంది సరస్వతి.

"వాడి సెక్రటరీ వస్తోంది" అన్నాను ముక్తసరిగా.

"అదేమిటి?" వాడు రాడా?"

"ఆఫీసులో లేడు. సెక్రటరీని రానియ్యి. విషయాలు తెలుస్తాయి"

"ఏంలేమంటున్నారో అర్థం కావడం లేదు. ఉంటే వాడు ఇక్కడ వుండాలి. లేకపోతే ఫోన్ దగ్గర అందుబాటులో వుండాలి! అంతే మరి! సెక్రటరీని పంపించడమేమిటి? ఇంటికి వెళ్లగానే గట్టిగా అడగండి!"

"వెర్రిదానా! వాడు కొత్త ఇంట్లోకి వెళ్లాడు. ఆ సంగతి కూడా మనకి రాయలేదు. మనం సంతోషించం అని వాడికి నమ్మకం కలిగిందేమోనే సరసూ! ఆఫీస్ వాళ్లకి కూడా గృహప్రవేశం పేరు చెప్పి మందివ్వల్సి మక్కరి వ్వ లేదే!"

ఇదింతా నీకెలా చెప్పడం! నాకే జీర్ణం గాకుండా వుంటే.

ఆమె కళ్లలో గాజుపొర కదులుతోంది. ముదిమి తెచ్చిన ముడతలు చర్మాన్ని కసిగా కాటేసి, కళ్లచుట్టూ కుంచించుకుపోయి వలయాలై ముద్రలు పడిపోయాయి. చిత్రకారుడు పులిమినట్టు కళ్ల కింద రంగుల వలయాలు.

"బయటికి పద! హోటల్ వద్ద కామకుని వుండమంది ఆమె" రెండు చేతుల్తో భరువులందుకున్నాను.

"స్టీల్ బక్కెట్ జాగ్రత్త సుమండీ! వాడికోసం మట్టిన పూతరేకులూ, తొక్కుడు లడ్లూ వున్నాయి. పగలగొట్ట గలరు" అంది సరస్వతి.

తలూపి బయటికి కదిలాను.

నాకది ఢిల్లీ నగరంలాగా లేదు. పాడుపడి పోయిన గల్ఫ్ మమ్మల్ని పొమ్మంటోందని పిస్తోంది.

ఇరానీ రెస్టారెంట్ బయట పేవ్‌మెంట్ మీద ఇద్దరం నిలబడ్డాం— రెండో ప్రపంచ యుద్ధంలో బర్మానుండి పారిపోయి వచ్చిన కాందిశీకుల్లా. మా ఎదర ఆగేజీ.

వాసు దంపతుల కోసం మా ముసలావిడ పప్పుళ్లు కూడా పట్టింది.

చివరికి ఆమె వచ్చింది. మమ్మల్ని చూడగానే గుర్తుపట్టింది. చక చక సాగిపోయే ఆ హిందీ ప్రపంచంలో, మేమిద్దరం మాత్రమే తెల్లమొహాల్తో నిలబడి వుంటాం. టాక్సీలో రాగానే మేము స్పష్టంగా కనిపించి వుంటాం.

వస్తూనే నమస్కారం పెట్టింది.

"షీలా. పెర్సనల్ సెక్రటరీ టూ యువర్ సన్ మిస్టర్ వాసు!"

మనసులోనే ఆశీర్వదించి, పైకి చిరునవ్వుతో తలూపాను. సరస్వతి రెండు చేతులూ కలిపింది, నమస్కార భంగిమలో.

నా భార్య చేతులందిపుచ్చుకుంది షీలా. ఆమె తెలుగమ్మాయే!

"మీ కూతిరిలాంటిదాన్ని అమ్మగారూ! ఆశీర్వదించండి!" అంది.

చెప్పొద్దూ. మాకు ఎడారి ప్రపంచం లాగా కనిపిస్తోన్న యీ మహానగరంలో, ఆమెలాంటి కూతురే కాదు— ఆమెలాంటి గైడ్ దొరికినా చాలు మా అదృష్టాన్ని ఏమని వర్ణించుకోగలం!

"సంతోషం తల్లీ! అబ్బాయి ఎక్కడికి వెళ్లాడమ్మా?" అడిగింది సరస్వతి.

"ఫీల్డ్ మీదికి వెళ్తున్నట్టు చెప్పారమ్మ గారూ! ఆఫీసుకు కూడా తాను ఎక్కడ వున్నదీ ఫోన్ చేయలేదు" అంది షీలా.

"ఎక్కడున్నదీ ఎప్పటికప్పుడు ఫోన్ చేస్తూంటాడా?" డిటెక్టివ్ ప్రశ్న ఒకటి అడిగాను.

షీలా మందహాసంతో తలూపి, "రండి మనం వెళ్దాం" అంది.

"అబ్బాయి ఇల్లు తెలిసిందా తల్లీ?" మా ముసలిదాని గాజుకళ్ళలో ఎంతో ఆశ, మరెంతో వెలుగూ!

కోడలు పిల్లనైనా త్వరగా చూడాలని కొట్టుకుంటోంది ఆమె ప్రాణం. కొడుకైనా కూతురైనా ఆ అమ్మాయే కదా!

షీలా నిరాశగా చూసి— "తెలియదమ్మ గారూ! మా ఇంటికి తీసుకువెళ్తాను. సార్ రాగానే మీ ఇంటికి మీరు వెళ్ళిపోదురు గానీ..." అంది.

మా ముసలావిడ కుప్ప కూలిపోయినట్టు చూస్తోంది... తలదించుకుని టాక్సీలో వాళ్ళ ఇంటికి బయల్దేరాం.

టాక్సీ ఢిల్లీ రోడ్లమీద పరుగులు తీస్తోంది.

"మాది మామూలు ఇల్లే అమ్మగారూ; కాస్త సర్దుబాటు చేసుకోండి!" అంది షీలా.

"అదేమిటమ్మా! నీ ఆప్యాయతకు మించి కడతామా!..." అంది సరస్వతి.

"అమ్మాయ్ షీలా! నీకు ఇబ్బందయితే చెప్పమ్మా, హోటల్‌లో దిగుతాం!" అన్నాను.

షీలా నొచ్చుకున్నట్టు చూసింది.

"వద్దు నాన్నగారూ!" అంది నొచ్చుకు

## చివరికి దొరికింది



కరిష్మాకపూర్ జంటగా తన కుమారుడు బాబీ డియోల్ హీరోగా తొలి చిత్రం వేద్దామనుకున్న ధర్మేంద్ర ఆ ప్రయత్నంలో విఫలం అయినా, ఇప్పుడు మరో తాజా అమ్మాయిని పట్టాడు. రాజేష్‌ఖన్నా — డింపుల్ కపాడియాల కుమార్తె 'ట్వింకిల్' జంటగా బాబీతో చిత్రం చేస్తున్నాడు.

కున్న గొంతుతో.

ఆర్ద్రతా, అభిమానం, దయా కలగలిసిన కలుకు! ఇలాంటి అమ్మాయికెలాంటి జీవితం పట్టా పరమకుని వుందో తర్వాత గానీ తెలియలేదు నాకు.

సన్నపాటి సందుకివతల ఆగింది టాక్సీ.

రోడ్లు చెత్తా చెదారంతో నిండిపోయి వున్నాయి. దేశ రాజధానిలో ఇలాంటి మామూలు కూడా ఎంతో బాగుండాలి. క్రమశిక్షణా, నిజాయితీ మనలో నానాటికే మృగ్యమైపోతున్నాయి.

రెండే రెండు గదులు. డాబా ఇంట్లో ఒక ప్రక్కగా వుంటోంది షీలా.

రెండు గదులే అయినా నీట్‌గా అమర్చు కుంది. టేబుల్ మీద షీలాతో బాటు ఒక పాప ఫోటో వుంది. మా ఇద్దరికే కాలకృత్యాలు ముగిశాయి.

ఫ్లాస్కులోంచి టీ గ్లాసులో ఒంపి ఇచ్చింది షీలా.

"నిన్న మా పాప ఇంటికి వచ్చినప్పుడు కప్పులు పగిలిపోయాయి!" నవ్వింది షీలా. ఆమె కళ్ళలో వింత మెరుపు. కప్పులతో ఆడుకుంటే అవి పగిలిపోకుండా వుంటాయా.

నాకు గుటక పడలేదు. షీలాకి పెళ్ల య్యిందా! పాప వుందా! మరి వాళ్ల ఆయనెక్కడ? ఇంట్లో ఎక్కడా మగవాళ్ల బట్టలు కనిపించడం లేదు.

నా అనుమానం గమనించింది షీలా.

"ఆయనా, నేనూ విడిగా వుంటున్నాం" అంది షీలా.

ఎందుకు?

ఇంత అందమైన పిల్ల అయివుండీ; అణకువా, అభిమానం, ప్రేమా కలిగివున్న పిల్ల పెళ్లయివుండీ— ఒంటరిగా వుండటమా?

"నా కర్మ... నాన్న గారూ!" అంది గుటకమింగి.

ఆమె కంఠం వద్ద బొత్త మరింత లోతుకు వెళ్ళిపోయింది.

ఆరాటం, ఆవేదనా పేగులు ఉంగలు చుట్టుకుని బయటికి రాకుండా, ఆమె చేస్తోన్న ప్రయత్నం నాకర్థమవుతోంది.

"వారికి నా మీద అనుమానం నాన్న గారూ! నేను ఉద్యోగం చేయరాదట. ఆఫీసులో ఒక మగవాడి దగ్గర అసలు కుదరదట! ఈ మహానగరంలో బతకాలంటే భార్యాభర్త లిద్దరూ గొడ్డుల్లాగా కష్టపడాలి. ఈ ఇంటికి అద్దె పదిహేను వందలు! నా జీతంలో సగం!" పేగులు ఉంగలు చుట్టుకు పోతు న్నాయి. ఈ సారి ఆమె బరస్టయింది.

కష్టాల కొక క్రమం వుంటుంది. సిటీ బస్సులో, రుతువులో వచ్చినట్టు అవి క్రమం తప్పకుండా వస్తాయి. వాటిని తట్టుకునే స్థయిర్యం మనకబ్బుతుంది. ఎక్కడో సమ తూకం తప్పితే— క్రమం తప్పి అన్నీ ఒకేసారి కట్టుకుని దాడిచేస్తాయి. మనిషి తట్టుకోలేడు.

ఇక షీలా ఎంత? ఆడకూతురు.

కూతుర్ని, శక్తిలేకపోయినా రెసిడెన్షియల్ స్కూల్లో వుంచి చదివిస్తోంది.

"ఇక్కడ రోజా యాక్సిడెంట్లో నాన్న గారూ! అది నా ప్రాణం! దాన్ని చూసుకునే ఇంకా బతుకుతున్నాను."

ఆమె మాటలు వాస్తవాలే అనిపిస్తోంది.

ఆమెకి తల్లివుందట! ముసలిదానికే మధ్య యాక్సిడెంటయ్యిందట!

"ఎలా అయ్యింది?"

"స్కూటర్ ఢీకొట్టింది."

"పాపం!" ఇప్పుడెక్కడుంటోం దావిడ?"

"ఆవిడ మొదట్నుంచీ నా దగ్గర వుం డదు."

"మరి!"

"ఆమెకింకో కొడుకున్నాడు."

"నీ బ్రదర్ కాదా!"

షీలా తలదించుకుంది. "మా నాన్నగారు నా చిన్నప్పుడే చచ్చిపోయారు. మా అమ్మ నన్ను వదిలిపెట్టి ఎటో వెళ్లిపోయింది. పుణ్యాత్ములు— ఇంకా లోకం గొడ్డు పోలే దండి! ఈ లోకంలో మా అమ్మలాంటి వాళ్లే కాదు. పుణ్యాత్ములు కూడా వున్నారు. నన్ను అనాథాశ్రమంలో చేర్పించారు."

"అప్పుడు నీ వయస్సు?"

మనసు పొరల్లో ఆర్ద్రత చిల్లుపడింది. నరాల్లో, మస్తిష్కంలో బలమైన కుదుపు! ముక్కుపుటాలు వణికి కుంచించుకుపో యాయి. గొంతు బిగబట్టింది. లజ్జ, అపహాసం ఆమె మొహంలోని కండరాలను నొక్కిపారే శాయి. చిల్లు పడిపోయిన ఆర్ద్రతా ప్రవాహం కంటిపొరల్ని ఛేదించుకుంటూ కనుకొలకుల్లో, కొలనులుకట్టి ఇక ఇముడలేక కిందికి ధారలు కడ్తున్నాయి.

నేనే నిభాయించుకోలేకపోతున్నాను.

మా ముసలావిడ షీలాను కావిలించు కుంది. కన్నీటి ప్రవాహానికి అంతులేని శక్తి వుంది. ఎలాంటి కష్టాన్ని సైతం —జలపాతం చెత్తను నెట్టి శుభ్రపర్చినట్టు వూడ్చి వూది పారే స్తుంది.

జేబురుమాలుతో కళ్లు ఒత్తుకున్నాను.

"అప్పుడు నాకయిదేళ్లు నాన్నగారూ!" అంది షీలా రవంత తేటపడి.

"అంటే ఊహ తెలుసు నీకు!"

తలూపింది షీలా.

"ఎలా తట్టుకున్నావమ్మా!" అడిగింది సరస్వతి.



## దివ్య ప్రేమ

యువ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న నటి దివ్యభారతి సాజిద్ నడియాడ్‌వాలాతో తన ప్రేమవ్యవహారం గురించి ఒప్పేసుకుంది. మేం గాఢమైన ప్రేమలో ఉన్నాం. త్వరలో పెళ్ళి కూడా చేసుకోబోతున్నాం— అం టోంది దివ్య.

"నేను తట్టుకోలేకపోయింది దానిక్కాదమ్మ గారూ! అమ్మ అప్పుడప్పుడూ అనాథ శరణాలయానికి వచ్చేది. మామూలుగా అందరినీ చూడటానికి వచ్చినట్టు. ఆమె వెంట ఎవరో మగాడు. తర్వాత ఆయన్నే మా అమ్మ పెళ్ళి చేసుకుందట."

"అప్పుడు కూడా నిన్ను ఇంటికి తీసుకువెళ్లలేదా?"

"లేదు ఆయన ఒప్పుకోలేదట. అమ్మ ఏడుస్తూ చెప్పింది. అదంతా నా కన్నీళ్లు తుడవడానికేనని నా కర్థమయింది."

నిట్టూర్చాను.

ప్రక్కనే హోటల్. ఆమె కారియర్ కట్టించుకువచ్చింది. ముగ్గురం ఎంగిలిపడ్డాం.

"ఆఫీస్‌కోసారి ఫోన్ చేయకపోయావా మరి, అబ్బాయి వచ్చాడేమో! అంది సరస్వతి."

"తిరిగి బయటికి వెళ్తానమ్మగారూ! ఆస్పత్రికి వెళ్ళాలి. అమ్మను ఈ రోజు డిశ్చార్జ్ చేస్తారు" అంది శీల.

"పద మరి, నేనూ వస్తాను." డబ్బు పర్సు తడుముకున్నాను.

"మీకు ట్రబులవుతుందేమో నాన్నగారూ! ఢిల్లీ మీకు కొత్త కదూ!" అంది శీల.

"ఫరవాలేదమ్మా, డిశ్చార్జ్ చేసేటప్పుడు డబ్బు అవసరం పడ్తుంది. నాన్న గారిని రానివ్వు" అంది సరస్వతి.

శీలా కళ్లలో నీళ్లులికాయి. పమిటి కొంగులో కళ్లు దాచుకుంది.

అప్పుడు గమనించాను. ఆమె చేతిన ఇంతకు ముందు రెండు బంగారు గాజులుండేవి. ఇప్పుడవి లేవు.

అడిగాను.

"భోజనం కారియర్ కట్టించుకు రావడానికి వెళ్లినప్పుడే పక్కనే బంగారం కొట్లో అమ్మాను నాన్నగారూ! నాకు జన్మనిచ్చిన తల్లి. దాన్ని ఇంటికి తీసుకురావాలి కదా! ఆస్పత్రిలో రెండు వేలు కట్టాలి.

"మీ బ్రదర్ ఇదంతా చూసుకోడా!"

"యాక్సిడెంటై వారం రోజులైంది. ఇంతవరకూ చూడటానికే రాలేదు, బిల్లు ఎక్కడ మీదపడ్తుందో అని!" అంటోంది అమ్మ.

"మీ అమ్మను మళ్లీ పెళ్లి చేసుకున్న ఆయనో.."

"ప్చ్... ఎప్పుడో పారిపోయాడు."

"నీ గాజులు తిరిగి విడిపిద్దాం! పద! నా దగ్గర డబ్బుంది! పదమ్మా!" బయల్దేరాను.

ఆమె నా చేతులు పట్టుకుని సున్నితంగా నిరాకరించింది.

శీలా వెంట ఆస్పత్రికి మాత్రం వెళ్ళగలిగాను.

ముసలావిడతో టాక్సీలో తిరిగి వస్తూ— "మీ కెప్పుడు రిజర్వ్ చేయించమంటారు రైల్వే టికెట్స్?" అంది శీలా.

వాళ్ల అమ్మ మగతగా పండుకుంది.

తెల్లబోలేదు.

"అబ్బాయి ఫోన్‌లో కలిశాడు కదూ!" అడిగాను.

తలూపింది.

మౌనంగా రోడ్ల వైపు చూస్తున్నాను.

ఈ ఢిల్లీ నా పాలిట ఎడారే! మా ముసలావిడ ఎలా తట్టుకుంటోందో...

"క్షమించండి నాన్నగారూ!"

"ఎందుకమ్మా, నువ్వేం చేశావ్?"

ఆమె మాట్లాడలేదు. తల అటు తిప్పుకుంది. ఆమె కంటి నీరు నేను చూడటం ఇష్టం లేక కాబోలు! ఈ కంటి నీరు— నా కోసం! మా ముసలావిడ కోసం!

ఎన్నో కటిక నిజాలు చెప్పిన శీలా— మరో చేదు నిజం చెప్పాలి.

ఫోన్‌లో ఏం మాట్లాడాడు వాసు?

"ఫ్లాట్ ఆమె పేరన కొన్నారు."

అర్థమయ్యింది. కోడలు కొనుక్కుంది ఫ్లాట్. పాత స్మృతులకూ, బీరకాయ పీచు సంబంధాలకు ఫుల్ స్టాప్ పెట్టమని వుంటుంది.

'ఇంతకూ వాసు ఫోన్‌లో ఏం మాట్లాడాడు?'

గుండె పీచు పీచుమంటోంది. వాడి వుద్దేశ్యమేమిటి?

తల్లీ, తండ్రి అక్కర్లేదా వాడికి?

శీలా వివరించి చెబితే బాగుండును.

ఆమె చెప్పినా తట్టుకోగలిగే ధైర్యం నాకుందా?

రైల్వేస్టేషన్ దగ్గర ఆపింది టాక్సీ.

● ● ●

శోకం!

గర్భశోకం!

రెండు గంటలు పట్టింది సరస్వతి తేరుకోవడానికి!

బయల్దేరాం.

"లగేజ్...! అంది సరస్వతి"

పూతరేకులూ... తొక్కుడు లడ్డూ...

"శీలాకిచ్చెయ్... పచ్చళ్ళు కూడా...!"

ఆమె వినకుండా గొణుక్కున్నాను... వణికే గొంతుతో.

"శీలా! ప్రేమ భావం ఎంత గొప్పదో నిన్ను చూసి తెలుసుకున్నానమ్మా! చిరకాలం బతుకు తల్లీ! ప్రేమ ప్రేమను ప్రేమిస్తుంది... కానీ ప్రేమించే వారికి వేదన మిగులుతుందమ్మా!"




కత్తిరింపు చిత్రం